తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
15.11.2026
Follow :

అర్హులందరికీ పింఛన్లు



పింఛను రానీ వారు అంటూ ఉండరు

గత ప్రభుత్వం
కొత్త పెన్షన్ ఒక్కటి కూడా ఇవ్వలేదు

పెన్షన్ల పత్రాల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ విజయ రమణారావు

సుల్తానాబాద్,నవంబర్ 14(జనంసాక్షి) : మీ విజ్ఞన్నగా చెప్తున్నా!! పెద్దపల్లి నియోజకవర్గంలో ఏ ఒక్క పెన్షన్ రానివారు ఉండరని,దరఖాస్తు చేయనివారు చేసుకోవచ్చని,గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయలేదని ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు అన్నారు.శనివారం స్థానిక ఎస్వీఆర్ గార్డెన్ లో పెన్షన్ల పత్రాల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరుకాగా మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ కమిషనర్ టి రమేష్ ఎంపీడీవో దివ్యదర్శనరావు ఘన స్వాగతం పలికారు.అనంతరం జరిగిన సమావేశంలో విప్ విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే మూడు సంవత్సరాలు అవుతుందని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని ప్రకటించారు. వృద్ధాప్య పెన్షన్ తప్ప అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేశామని సుల్తానాబాద్ మండలంలో 755 పెన్షన్లు మంజూరు చేశామని స్పష్టం చేశారు. 29 రాష్ట్రాలలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నెరవేరుస్తున్నారని తెలిపారు. కొంతమంది కావాలని వాట్సాప్ లలో ఇందిరమ్మ ఇండ్లు ఎక్కడ అని మెసేజ్లు పెట్టే వారికి సిగ్గుండాలని ధ్వజమెత్తారు. బి ఆర్ ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేస్తామని రాష్ట్ర ప్రజలను మాజీ సీఎం కెసిఆర్ మోసం చేశారని ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. తాము ఇచ్చిన హామీ మేరకు మొదట విడుతగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఐదు లక్షలు ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు.ఇంకా రెండో విడత ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేస్తామని ప్రతి పేదలు ఇల్లు కట్టుకునే సౌలభ్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామని,200 యూనిట్ల ఫ్రీకరంటు అమలు చేయడంతో పాటు రేషన్ కార్డులు అందజేశామని స్పష్టం చేశారు. నేడు ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందజేస్తున్నామని మార్చి నాటికి వృద్ధాప్య పెన్షన్లు కూడా అందజేస్తామని విజయ రమణారావు పేర్కొన్నారు.ఇంకా రెండు సంవత్సరాల కాలంలో వచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతామని విజయ రమణారావు స్పష్టం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా కొనుగోలు కేంద్రాలలో కటింగ్ ల పేరుతో రైతులను మోసం చేస్తే, నేటి ప్రభుత్వం గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తున్నామని, రైతు నుండి వడ్లు కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు

మిగతా 2లో..



భీమన్న సన్నిధిలో
కార్తీక దీపోత్సవం

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమంలో భాగంగా, ఐదవ రోజు వేడుకలను ఆలయ ఏఈఓ జయకుమారి ప్రారంభించారు.నవంబర్ 10 నుండి డిసెంబర్ 8వ తేదీ వరకు కొనసాగనున్న ఈ పవిత్ర కార్తీక మాస పర్వదినాల సందర్భంగా, ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సుహాసినుల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సామూహిక దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.?ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులకు, సేవాసమితి సభ్యులకు ఆలయ అర్చకులు, అధికారులు పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు, వాయనంతో పాటు శ్రీ స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ వేడుకల్లో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.- వేములవాడ(జనంసాక్షి):

మద్యం మత్తులో యువత..


రోడ్డు ప్రమాదాల్లో కుటుంబాలకు తీరని శోకం

సరదా కోసం మొదలైన అలవాటు.. ప్రాణాల మీదకు తెస్తున్న ప్రమాదం

జనంసాక్షి ప్రత్యేక కథనం:నేటి యువతలో కొందరు మద్యం, మత్తు పదార్థాల బారినపడి తమ బంగారు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. స్నేహితుల ప్రోత్సాహం, సరదా, పార్టీల పేరుతో మొదలయ్యే మద్యం అలవాటు క్రమంగా వ్యసనంగా మారుతోంది. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు. కొందరు యువకులు ప్రాణాలు కోల్పోతుండగా, మరికొందరు శాశ్వత వైకల్యానికి గురవుతున్నారు.

ఒకరి నిర్లక్ష్యం.. ఎన్నో కుటుంబాలకు కన్నీళ్లు

మద్యం సేవించి వాహనం నడపడం ఒక్క వ్యక్తి ప్రాణానికే కాదు, రోడ్డుపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరం. మత్తులో వేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాల్లో కుటుంబానికి ఆధారమైన యువకులు మృత్యువాత పడితే తల్లిదండ్రులు, భార్యాపిల్లలు దిక్కుతోచని స్థితిలో మిగిలిపోతున్నారు.



తల్లిదండ్రుల ఆశలు ఆవిరి!

కన్నబిడ్డ ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. కష్టపడి చదివించి, మంచి భవిష్యత్తు కోసం ఎన్నో త్యాగాలు చేస్తారు. కానీ కొందరు యువత చెడు అలవాట్లకు బానిసై కుటుంబ సభ్యుల ఆశలను దూరం చేసుకుంటున్నారు. క్షణిక ఆనందం కోసం ప్రాణాలను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసం?

యువత ఆలోచించాలి.. కుటుంబాల కోసం మారాలి

మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. మత్తులో ఎట్టి పరిస్థితులోనూ వాహనం నడపకూడదు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కారు నడిపేవారు సీట్‌బెల్ట్ పెట్టుకోవాలి. స్నేహితులు కూడా మద్యం సేవించి వాహనం నడిపే వారిని ప్రోత్సహించకుండా అడ్డుకోవాలి. అవసరమైతే ప్రత్యామ్నాయ రవాణా ఏర్పాటు చేయాలి.

యువతకు ఒక్కటే విజ్ఞప్తి..

మద్యం మత్తు కొన్ని గంటలే.. కానీ దాని వల్ల కుటుంబానికి కలిగే నష్టం జీవితాంతం! మీ కోసం ఎదురుచూసే తల్లిదండ్రులు, భార్యాపిల్లలను గుర్తు చేసుకోండి. వేగం కన్నా ప్రాణం ముఖ్యం.. మత్తు కన్నా కుటుంబమే ముఖ్యం. ప్రమాదాలకు దూరంగా ఉండండి.. బాధ్యతాయుతమైన యువతగా సమాజానికి ఆదర్శంగా నిలవండి.

ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

ట్రాన్స్‌జెండర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన వేములవాడ డీఎస్పీ

వేములవాడ (జనంసాక్షి):ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది.జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు శనివారం వేములవాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో వేములవాడ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ.వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు ఇతర దేవాలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించరాదని సూచించారు. శాపనార్థాలు పెట్టడం, బలవంతంగా డబ్బులు వసూలు చేయడం, శుభకార్యాల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలపై ఫిర్యాదులు అందితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. వారి గౌరవానికి భంగం కలిగించేలా ఎవరైనా ప్రవర్తించినా, వేధించినా, దూషించినా లేదా ఉపాధి, సంక్షేమానికి సంబంధించిన సమస్యలు ఎదురైనా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్) యాక్ట్, 2019 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈసమావేశంలో వేములవాడ పట్టణ సి.ఐ వీరప్రసాద్,రూరల్ సి.ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.



జనంసాక్షి



వెలిచాలలో పిల్లల గ్రామ సభ

వాని ప్రశ్నలకు సమాధానం చెప్పిన సర్పంచ్ వీర్ల నర్సింగరావు

రామడుగు(జనంసాక్షి): రామడుగు మండలం వెలిచాల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పిల్లల గ్రామ సభ నిర్వహించారు.దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ వీర్ల నర్సింగరావు, పాలకవర్గ సభ్యులు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన పిల్లల గ్రామ సభలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సర్పంచ్ సమాధానాలు చెప్పారు. వారి సమస్యలకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ వీర్ల నర్సింగరావు మాట్లాడుతూ గ్రామంలో గ్రామ సభలు ఎలా నిర్వహిస్తారు, ప్రజా సమస్యలు ఎలా పరిష్కరిస్తారు అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన రావాలి. విద్యార్థులకు చదువుతో పాటు సమాజంపై అవగాహన, ప్రశ్నించే విధానం ఉండాలి" అని కోరారుఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటుంది

పీఏసీఎస్ చైర్మన్ కోల రమేష్



రామడుగు(జనంసాక్షి):రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటు ఆదుకుంటుందని రామడుగు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేష్ అన్నారు. మండలంలోని షానగర్, కిష్టాపూర్ గ్రామాల్లో స్మార్ట్ కార్డు పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. సర్పంచ్ గునుకొండ శైలజ అధ్యక్షతన శనగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెంచడం కోసమే స్మార్ట్ కార్డులు పంపిణీ బోగస్ కార్డుల అడ్డుకట్టతొ పాటు 9 రకాల సెక్యూరిటీ ఫ్యూచర్లతో పకడ్బందీగా తయారు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాల గుర్తింపు కోసం ఒకే కార్డు విధానం ప్రవేశ పెట్టడం కోసమే స్మార్ట్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇల్లు లేని ప్రతి కుటుంబానికి పక్కా ఇంటి నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. విడతలవారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. లబ్ధిదారులు సమన్వ యం తో ఉండాలని కోరారు. ప్రపంచం హెల్త్నో ప్రభావం కొనసాగుతుందని దాని ఫలితంగా రాష్ట్రంలో కరువు ఛాయలు ఏర్పడుతున్నాయని వాటిని ఎదుర్కొనడం కోసం ప్రజలంతా అప్రమత్తతతో ఉండి ప్రతి నీటిబొట్టును కాపాడుకోవాలని కోరారు. వి బి జి రామ్ జి పథకం సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందే విధంగా గ్రామంలోని పనులను గుర్తించి గ్రామ అభివృద్ధికి సైతం తోడ్పడాలని కోరారు. మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవాజి హరీష్ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబాలను ఆదుకోవడం కోసమే ప్రభుత్వం ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్,ప్రతి మహిళకు ఉచిత ప్రయాణం, ఉచిత సిలిండర్ పంపిణీ లాంటి అనే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు గునుకొండ శైలజ, వేల్పుల మల్లేశం, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్మాజీ సర్పంచులు సైండ్ల నర్సింగం, గునుకొండ అశోక్ కుమార్, ఉపసర్పంచులు చిరుత అంజయ్య కటకం మనీష్, నాయకులు నేరెళ్ల ఆంజనేయులు, బొమ్మరవేణి తిరుపతి, రాళ్ల బండి సంతోష్ రెడ్డి,లేఖరాజు, పెంటి శంకర్, రవి జిపిఓ మహేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు

అర్హులందరికీ పింఛన్లు

జమ అయ్యే విధంగా చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు,డిఆర్డి ఓ పిడి,రవీందర్, ఎంపీడీవో దివ్యదర్శనరావు, కమిషనర్ టి రమేష్, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు ఈర్ల స్వరూప శేఖర్ కందునూరి సమత కుమార్, గరిగే శోభారాణి శ్రీనివాస్, బాకం సాయికిరణ్ యాదవ్,ఉట్ల వర ప్రదీప్, చింతల రాజు,తొర్రి కొండ ప్రభాకర్, కల్వల శంకరమ్మ ఓదెలు,అమరిశెట్టి శ్రావణి రాకేష్, సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, గాదాసు మంజుల రవీందర్ తో పాటు మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి కోదాటి సాయికిరణ్,సర్పంచులు కాంపల్లి సతీష్ కుమార్,ఓగుల పూజ రాజేందర్,గుండేటి దేవేందర్,చిలుక స్రవంతి సతీష్,కర్రె కవిత కుమార స్వామి,అబ్బోజు కవిత చారి,ఎరుకొండ స్రవంతి రమేష్,కొత్తూరి స్వరూప రవీందర్, ఓజ్జ సంపత్ యాదవ్, మేకల పోచాలు యాదవ్,వీరగోని రమేష్ గౌడ్,జూపల్లి తిరుమల్ రావు, చిన్నయ్య, దీకొండ భూమేష్ కుమార్,సట్టు ఉత్తమ కుమారి,అట్ల కుమార్, గుడుగుల సతీష్, గుడికందుల భాగ్యలక్ష్మి,ఉప్పు లక్ష్మి,సుబ్బని అనసూయ, తోపాటు సింగిల్ విండో చైర్మన్లు కల్లేపల్లి జానీ,భాస్కర్ రెడ్డి,దన్నాయక్ శ్రీనివాసరావు,తోపాటు పన్నాల రామన్న,కుమార్ కిషోర్,మండలంలోని అన్ని గ్రామాల లబ్ధిదారులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విప్ విజయ రమణారావుతో కలిసి పెన్షన్ పత్రాలు పంపిణీ చేసిన సర్పంచులు

రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నూతన పెన్షన్లు మంజూరు చేయడంతో,శనివారం స్థానిక ఎస్.వి.ఆర్ గార్డెన్లో జరిగిన పెన్షన్ల ఉత్తరాల పంపిణీలో భాగంగా ప్రభుత్వ విప్ విజయ రమణారావుతో కలిసి కాట్నపల్లి సర్పంచ్ ఓగుల పూజా రాజేందర్,నీరుకుల్ల సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందజేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ విజయ రమణారావు లక్ష్యమని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అట్టడుగు వర్గాలకు అండగా ఉంటుందని వారు తెలిపారు.వృద్ధాప్య పెన్షన్లు కూడా మార్చి నాటికి పూర్తి చేస్తామని ప్రభుత్వ విప్ విజయ రమణారావు తెలిపారని వారు స్పష్టం చేశారు.

బీజేపీ నాయకుడు గొజ్జుల గంగారెడ్డికి సముచిత గుర్తింపు కల్పించాలి

వేములవాడ, నవంబర్ 14 (జనంసాక్షి):



గత 40 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలోనే కొనసాగుతూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ఇతర పార్టీల వైపు వెళ్లకుండా బీజేపీ జెండానే తన రాజకీయ ప్రయాణంగా భావించి నిరంతరం పనిచేస్తున్న వేములవాడ రూరల్ మండలం నమలిగుండు పల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు గొజ్జుల గంగారెడ్డి. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఇప్పటివరకు ఎలాంటి పదవులు ఆశించకుండా, పార్టీ అభివృద్ధి కోసం, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ అహర్నిశలు కృషి చేస్తూ వస్తున్నారు.గతంలో నక్సలైట్ల బెదిరింపులు ఎదురైనప్పటికీ, ఏమాత్రం భయపడకుండా ప్రజల మధ్య ఉంటూ, ప్రజలకు అండగా నిలుస్తూ, పార్టీ కోసం ధైర్యంగా పోరాటం చేసిన నాయకుడు గంగారెడ్డి. సుదీర్ఘ రాజకీయ అనుభవం, పార్టీ పట్ల అంకితభావం, నిబద్ధత కలిగిన నాయకుడిని పార్టీ అధిష్ఠానం గుర్తించి గంగారెడ్డి కి జిల్లా స్థాయిలో లేదా రాష్ట్ర స్థాయిలో సముచిత స్థానం కల్పించి, ఆయన సేవలకు తగిన గుర్తింపు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ అధిష్ఠానాన్ని వేములవాడ నియోజకవర్గ ప్రజలు, పార్టీ అభిమానుల కోరుతున్నారు.

విద్య, విజ్ఞాన రంగాల అభివృద్ధికి నెహ్రూ కృషి చిరస్మరణీయం



వేములవాడ (జనంసాక్షి):భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వేములవాడ న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో నెహ్రూ కీలక పాత్ర పోషించారని, దేశ తొలి ప్రధానిగా 17 ఏళ్ల పాటు సేవలందించారని తెలిపారు. విద్య, విజ్ఞాన, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి పునాదులు వేశారని పేర్కొన్నారు. నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని, ఆయన జయంతిని జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, కోయల్ కార్ మోహన్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు

- కౌన్సిలర్లు వర ప్రదీప్,సాయి కిరణ్ యాదవ్



సుల్తానాబాద్,నవంబర్ 14(జనంసాక్షి) : మున్సిపల్ పరిధిలోని ఆరు ఏడవ వార్డులలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందజేస్తున్నామని ఆరవ వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ యాదవ్,ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ విజయ రమణారావు అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ రకాల పెన్షన్లను ఉట్ల వర ప్రదీప్, బాకం సాయికిరణ్ యాదవ్,పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు ఏడు వార్డులలో వితంతు ఒంటరి పింఛన్లతోపాటు అన్ని పెన్షన్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని హామీ ఇచ్చారు. వృద్ధాప్య పెన్షన్లు కూడా అర్హులందరికీ మంజూరు చేస్తామని తెలిపారు.పెన్షన్లు దరఖాస్తు చేసుకొని వారు కూడా తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, వారు స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ విజయ రమణారావు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తున్నారని కొనియాడారు.కావాలని ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రభుత్వ విప్ విజయ రమణారావు కు మంత్రి పదవి వరిస్తుందని తమ ఆశాభావాలను వ్యక్తం చేశారు.



నెహ్రూ రాజనీతి పరిపాలకుడు

ఘనంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్ విజయ రమణారావు.

సుల్తానాబాద్,నవంబర్ 14(జనంసాక్షి) : భారతదేశానికి రాజనీతి పాలనను అందించిన గొప్ప మహోన్నత వ్యక్తి చాచా నెహ్రూ అని, నేటి ప్రాజెక్టులు అన్ని నెహ్రూ నిర్మాణం చేసినవేనని, రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం నెహ్రూ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని నెహ్రూ విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విప్ విజయ రమణారావు మాట్లాడుతూ, భారతదేశానికి గొప్ప రాజనీతి పాలన అందించిన మహోన్నత వ్యక్తి పండిట్ జవహర్లాల్ నెహ్రూ అని ,వారి హయాంలోనే భారతదేశంలో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని నేడు తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులు సైతం వారి హయాంలోనే నిర్మాణం జరిగాయని వివరించారు. దేశంలో అధునాతన ఆసుపత్రుల నిర్మాణం చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్యం నేటికీ అందిస్తున్నారని వివరించారు. వారి ఆశయ సాధనకు అనుగుణంగా ముందుకు సాగాలని వివరించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి చేసింది శూన్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, అమీరి శెట్టి రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి, ముస్త్యాల రవీందర్, కుమార్ కిషోర్, మున్సిపల్ కౌన్సిలర్లు,ఉట్ల వర ప్రదీప్, భాకం సాయికిరణ్ యాదవ్, తొర్రి కొండ ప్రభాకర్, సి ద్ధ తిరుపతి, చింతల రాజు, సింగిల్ విండో చైర్మన్లు కల్లేపల్లి జానీ, భాస్కర్ రెడ్డి, సర్పంచుల పోరం మండల ప్రధాన కార్యదర్శి, కోదాటి సాయికిరణ్, ఓగుల పూజ రాజేందర్, అబ్బోజు కవిత, చిన్నయ్య, ఏరుకొండ స్రవంతి, మండలంలోని సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కుమార్ కిషోర్, న్యాతరి దేవేందర్ కుమార్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్



సుల్తానాబాద్,నవంబర్ 14(జనంసాక్షి) :

రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా సుల్తానాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు కందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్ కుమార్, యువ మోర్చా అధ్యక్షులు కొమ్మిడి రాజేందర్ రెడ్డి,ఎస్టీ మోర్చా అధ్యక్షులు మానుపటి బాలకృష్ణ, తదితరులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్కు తరలించారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ పర్యటన నేపథ్యంలో బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కులకు విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాలను శాంతియుతంగా వ్యక్తం చేసే హక్కు ఉందని, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం సమంజసం కాదని అన్నారు.

వ్యాస రచన పోటీల్లో చైతన్య ప్రతిభ



గంభీరావుపేట, నవంబర్ 14, జనం సాక్షి: ఎలక్షన్ లిటరసీ క్లబ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సిరిసిల్ల నియోజకవర్గ స్థాయి వ్యాస రచన పోటీల్లో గంభీరావుపేట జడ్పీహెచ్ఎస్ (బాలుర) పాఠశాల విద్యార్థి సీహెచ్. చైతన్య ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో 80 మార్కులు సాధించి టాప్ విజేతల్లో నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ విద్యార్థి చైతన్యను అభినందించారు. ఈ విజయానికి కృషి చేసిన సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులను ప్రశంసించారు. చైతన్య భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఉపాధ్యాయ బృందం ఆకాంక్షించింది.

భూభారతి సర్వే పనులను పరిశీలించిన ఆర్డీఓ



సిరికొండ, నవంబర్ 14 (జనం సాక్షి): నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని సిరికొండ మండల పరిధి పెద్ద వాల్గోట్ గ్రామంలో కొనసాగుతున్న భూభారతి సర్వే పనులను ఆర్డీఓ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రతిరోజూ 30 ఎకరాల భూమికి సర్వే నిర్వహించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా సమన్వయంతో పనిచేయాలని తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ పాలన అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవీందర్ రావు, గంగాధర్, సర్వేయర్ అంజలి, ఐకేఓ సర్వేయర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండలో నెహ్రూ జయంతి వేడుకలు



సిరికొండ, నవంబర్ 14 (జనం సాక్షి): సిరికొండ మండల కేంద్రంలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశాభివృద్ధికి నెహ్రూ చేసిన సేవలను, బాలల సంక్షేమం పట్ల ఆయన చూపిన ప్రత్యేక శ్రద్ధను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి శంకర్, జేజీఆర్, మోర్తాడ్ నాగేష్, ప్రవీణ్, నారాయణ, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోవింద్‌పేట్‌లో బాలల దినోత్సవ వేడుకలు



ఆర్మూర్,నవంబర్ 14(జనం సాక్షి):ఆర్మూర్ మండలం గోవింద్ పేట్ గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నా రులకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించి వారిలో ఉత్సాహాన్ని నింపారు.అనంతరం బాలబాలికలకు చాక్లెట్లు,బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దార్ల సుశీన్, పంచాయతీ కార్యదర్శి సుకన్య,వార్డు సభ్యులు బొడ్డు నవీన్,బాస బాలయ్య,అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు,ఆయాలు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు పట్టుదలతో సాధన చేస్తే జాతీయ,అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చు

బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



కమ్మర్‌పల్లి నవంబర్ 14(జనంసాక్షి) క్రీడాకారులు పట్టుదలతో సాధన చేస్తే జాతీయ,అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని స్టేడియంలో 12వ రాష్ట్రస్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ ను శనివారం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల భవిష్యత్తు భరోసానిచ్చిన నేత కేసీఆర్ అని రెండు శాతం రిజర్వేషన్ తో ఉజ్వల ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గుర్తు చేశారు. వచ్చే ఏడాది జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహకారంతో కమ్మరపల్లిలో నిర్మించిన భారీ స్టేడియం వల్లే నేడు రాష్ట్రస్థాయి క్రీడా పోటీల నిర్వహణకు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. స్టేడియంలో ఇంకొన్ని అభివృద్ధి పనులు పెండింగ్లో ఉన్నాయని స్థానిక సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్ తన దృష్టికి తెచ్చారని స్టేడియం ప్రహారి గోడ నిర్మాణం రహదారి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తగిన సమయం అవకాశం వచ్చిన వెంటనే ఈ పనులను తప్పకుండా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.త్వరలో పంజాబ్ లో జరగబోయే జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టు కు ఈ టోర్నమెంట్ నుండే క్రీడాకారులను ఎంపిక చేయనున్నారని ఆలిండియా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ శోభన్ వెల్లడించిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు.కమ్మర్‌పల్లి స్టేడియంలో జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ మీట్ నిర్వహించాలన్న జాయింట్ సెక్రటరీ ప్రతిపాదనకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.వచ్చే ఏడాది అన్ని హంగులతో ఎక్కడ ఏ లోటు రాకుండా పంజాబ్ తరహాలో కమ్మర్‌పల్లి వేదిక జాతీయ స్థాయి పోటీలను ఘనంగా నిర్వహిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్ కమ్మర్‌పల్లి సర్పంచ్ హారిక అశోక్,ఉపసర్పంచ్ అశోక్,మాజీ సర్పంచ్ గడ్డం స్వామి,గ్రామ కమిటీ అధ్యక్షుడు సుభాష్ గౌడ్,సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రటరీ శోభన్, తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నవీన్,మోర్తాడ్ సర్పంచ్ ఆనంద్ పీఈటి లు భూషణ్,మల్లేష్ గౌడ్ క్రీడా సంఘాల ప్రతినిధులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నపై జరిగిన హత్యాయత్నం కాదు.. బీసీ సమాజంపై జరిగిన హత్యాయత్నం

తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండు వినోద్



సిరిసిల్ల టౌన్ నవంబర్ 14 (జనం సాక్షి)తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న గారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న గోల్కొండ కోట నుంచి ప్రారంభమైన బీసీ రాజ్యాధికార యాత్ర గత 50 రోజులుగా విజయవంతంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో నిన్న మోత్కూరు మండలంలో యాత్ర జరుగుతున్న సమయంలో తీన్మార్ మల్లన్న గారిపై జరిగిన హత్యాయత్నాన్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండు వినోద్ తీవ్రంగా ఖండించారు. సిరిసిల్లలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూతీన్మార్ మల్లన్నపై జరిగిన దాడి కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదని, బీసీ సమాజ ఆత్మగౌరవ పోరాటంపై, బీసీల రాజ్యాధికార ఆకాంక్షపై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు.బీసీ ఉద్యోగుల హక్కుల పోరాటం, బీసీ కార్మికుల సంక్షేమం, బీసీ విద్యార్థుల భవిష్యత్తు, బీసీ నిరుద్యోగుల గొంతుకను అణచివేసే ప్రయత్నంగా ఈ ఘటనను చూస్తున్నామని పేర్కొన్నారు.తీన్మార్ మల్లన్నపై జరిగిన దాడిని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రాష్ట్ర పోలీసు శాఖ తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, జెడ్ ప్లస్ (జెడ్+) స్థాయి భద్రత కల్పించే అంశాన్ని పరిశీలించాలని కోరారు. రెండు కోట్ల బీసీ ప్రజల గొంతుకగా నిలుస్తున్న నాయకుడి భద్రతను కాపాడాల్సిన బాధ్యత పోలీసు శాఖపై ఉందని అన్నారు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా బీసీ రాజ్యాధికార సాధన కోసం తమ పోరాటం ఆగదని, తీన్మార్ మల్లన్నకు బీసీ సైనికులంతా అండగా ఉంటారని స్పష్టం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా మహిళా అధ్యక్షురాలు కలికోట రేణుక, కార్మిక విభాగం అధ్యక్షులు కోడూరు శ్రీహరి, సిరిసిల్ల పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి నరేందర్, మహిళా అధ్యక్షురాలు బిట్ల జ్యోత్స్న, ఉపాధ్యక్షులు శ్రీరామ్ సతీష్, కార్యదర్శి గుండ్లపల్లి గణేష్, సోషల్ మీడియా కన్వీనర్ అవధూత వెంకటేష్, తంగళ్లపల్లి మండల అధ్యక్షులు లక్కపాక రాకేష్, మొగిలి బాబు, కొంకిటి శ్రీధర్, చిన్నోజి, విద్యాసాగర్, పాసిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి

సిరిసిల్ల టౌన్ నవంబర్ 14 (జనం సాక్షి)పిల్లల్లో దేశభక్తి, సేవా భావం పెంపొందించేలా తల్లిదండ్రులు చూడాలని, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి అన్నారు. సిరిసిల్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో నెహ్రూ పార్క్ లో నిర్వహించిన భారత దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలలో పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి ముఖ్యఅతిథిగా హాజరై నెహ్రూ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూభారతదేశ తొలి ప్రధానిగా విశేష సేవలు అందించిన పండిత్ జవహర్ లాల్ నెహ్రూ 137 వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. నెహ్రూకు చిన్నపిల్లలంటే ఎంతో ప్రేమ ఇష్టం ఉండేదని, పిల్లలు కూడా వారిని ఎంతో ప్రేమగా చాచా అని పిలిచేవారని గుర్తు చేస్తూ ఈరోజు చాచా నెహ్రూ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా బాలల దినోత్సవం కూడా నిర్వహించుకుంటున్నామని అన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని, వారే రేపటి తరానికి భవిష్యత్తు అని అన్నారు. ప్రతి బాలబాలికకు నాణ్యమైన విద్య, ఆరోగ్యం, రక్షణ , మంచి స్వేచ్ఛపూరిత వాతావరణం కల్పించడం ప్రభుత్వాల బాధ్యత ప్రజలందరూ ఇందుకు సహకరిస్తూ పిల్లలకు రక్షణగా నిలుస్తూ వారి హక్కులను పరిరక్షణకు కృషి చెయ్యాలని పేర్కొన్నారు.పిల్లల్లో చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, దేశభక్తి, కుటుంబ విలువలను, సేవాభావంను పెంపొందించాలని అన్నారు. భయంతో వారిని అనవసరంగా నిరుత్సాహ పరుస్తూ సోమరులుగా తయారు చేయకుండ ఆన్లైన్ గేమ్స్ వంటి వాటికి పిల్లలు అలవాటు పడకుండ చూస్తూ వారిని క్రీడల పట్ల వారి అభిరుచి వరకు ఇతర మంచి కళల పట్ల ప్రోత్సహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు వేముల రాములు, దార్నం అరుణ లక్ష్మీనారాయణ, ఎర్రం వెంకట్రాజ్యం , దొంతునేని కళ్యాణి అశోక్ రావు , కూర భాగ్యలక్ష్మి దేవరాజ్ , ఎలుక వెంకటేశం ,అడిచెర్ల రూప సాయి కృష్ణ , బత్తుల రమేష్ , రిక్కమల్లె రజిత సంపత్ , అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ పాటి కుమార్ రాజు, మాజీ కౌన్సిలర్ రిక్కమల్లె సంపత్ మొదలగు పుర ప్రముఖులు ప్రజలు పాల్గొని నెహ్రూ విగ్రహానికి నివాళులర్పించారు.

సాయి మానసిక దివ్యాంగ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



జమ్మికుంట, నవంబర్ 14 (జనం సాక్షి):జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ కాలనీలో గల సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని దివ్యాంగ విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులే ప్రత్యేక టీచర్లుగా, అటెండర్లు గా వ్యవహరించారు .ప్రిన్సిపల్ గా సూత్రపు నారాయణమూర్తి,స్పెషల్ టీచర్స్ గా మహమ్మద్ హుస్సేన్,తాళ్ల రాజు,మిడిదొడ్డి అంజలి,అంబాల సింధు,మాటేటి రచన,వ్యవహరించారు.అలాగేబాలుర వార్డెన్ గా పల్లపు రాజ కుమార్, కొత్తగట్టు రవిలు,బాలికల వార్డెన్ గా మచ్చ దీక్షిత, వాచ్మెన్ గా కీర్తి సాయి,మచ్చ దీక్షిత లు,డాన్స్ టీచర్ గా మారేపల్లి జతిన్, అటెండర్ గా గుమ్మల్ల మనోజ్ లు,కుక్కుగామహమ్మద్ రెహానా వ్యవహరించారు.ఈ బాలల దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని నాయకులు బచ్చు శివకుమార్ భోజనంతో పాటుగా పిల్లలందరికీ బహుమతులు అందజేశారు.

కంఫర్ట్ గ్రామర్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు



కమాన్ పూర్, నవంబరు 14, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ సౌమ్య వినయ్ హాజరై.. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 'చాచా నెహ్రూ'గా పిలవబడే నెహ్రూ జీవిత చరిత్ర, దేశ నిర్మాణంలో ఆయన పాత్ర గురించి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం పిల్లలు ఫ్యాన్సీ డ్రెస్ షో లో పోలీస్, డాక్టర్, ఉపాధ్యాయుడు, రైతు, స్వాతంత్ర సమరయోధుడిగా వేషాలు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఉత్సాహభరిత నృత్య ప్రదర్శనలు చేశారు. పిల్లలు ప్రసంగాలు చేసి నెహ్రూ పిల్లల పట్ల చూపిన ప్రేమను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కుమార్, చంద్రలేఖ, స్వప్న, శిల్ప, మౌనిక, షాహనజ్, సంధ్య, రవళి, విజయలక్ష్మి, తహమేన్, లక్ష్మి, జ్యోత్స్న, మేఘన పాల్గొన్నారు.

విద్యార్థులకు జ్ఞాపకశక్తి పోటీ

నిజామాబాద్‌లో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్14 జనం సాక్షి:59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం ప్రాథమిక స్థాయి విద్యార్థులకు జ్ఞాపకశక్తి పోటీ నిర్వహించారు. విద్యార్థుల్లో ఏకాగ్రత, పరిశీలనా శక్తి, జ్ఞాపకశక్తిని పెంపొందించడంతో పాటు చదువుపై ఆసక్తిని కలిగించే ఉద్దేశంతో ఈ పోటీని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్ర గ్రంథాలయ డిప్యూటీ లైబ్రేరియన్ రాజిరెడ్డి, అసిస్టెంట్ లైబ్రేరియన్ జి. శ్రావణ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో రికార్డు అసిస్టెంట్ అభిలాష్, గ్రంథాలయ సిబ్బంది భాగ్యలక్ష్మి, పద్మావతి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వీణవంకలో ఎంబీబీఎస్ అర్హత లేకుండా క్లినిక్ నిర్వహిస్తూన్న వైద్యునిపై కేసు నమోదు

ఎస్ఐ ఆవుల తిరుపతి

వీణవంక నవంబర్ 14(జనం సాక్షి) వీణవంక మండల కేంద్రంలో ఎంబీబీఎస్ అర్హత లేకుండా క్లినిక్ నిర్వహిస్తూ,ప్రజలకు అల్లోపతి వైద్యం అందిస్తున్న మహమ్మద్ అన్వర్ పాషా పై పోలీసులు కేసు నమోదు చేశారు.వివరాల్లోకి వెళితే,తేదీ 23.12.2025 రోజున తెలంగాణ మెడికల్ కౌన్సిల్,డ్రగ్ కంట్రోల్ అధికారుల ఆకస్మిక తనిఖీలలో వీణవంక మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సమీపంలోని ఖ.దీ.క్లినిక్‌లో ఎంబీబీఎస్ అర్హత లేకుండానే అన్వర్ పాషా రోగులకు అల్లోపతి వైద్యం చేస్తూ,మందులు సూచిస్తున్నట్లు గుర్తించారు.దీనిపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ దండెం లాలయ్య కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం13.11.2026 న వీణవంక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి,తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరిగిందని ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

22న గోదావరి నది తీరాన నదీమా తల్లికి మహా హారతి



అంతర్గాం, జనంసాక్షి :నవంబర్ 22వ తేదీన ఆదివారం సాయంత్రం గోలి వాడ గోదావరి నది తీరాన నదీమా తల్లికి మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించనున్న దృష్ట్యా శనివారం ఆహ్వాన సమితి సభ్యులను ఎంపిక చేశారు. అనంతరం సభ్యులతో కరపత్రాలను ఆవిష్కరించారు.గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యా తంవెంకటరమణ ఆహ్వాని సమితి సభ్యులను ఎంపిక చేశారు. మండల కన్వీనర్ గా అందలోకనాదం, సభ్యులుగా మాడ ప్రభాకర్ రెడ్డి, తమ్మనవేని మల్లేష్, బాలసాని సత్తయ్య గౌడ్, ధరణి నరేందర్, ఆవుల జైపాల్ యాదవ్,పసుల రాజశేఖర్,మిడివెల్లి అంజి, ఆకుల హరీష్, కల్వాల రాజిరెడ్డి, అప్పాల రాజేందర్, దార వేణి మహేష్, లగిశెట్టి సతీష్, కిరాణం శివ, ఉత్తూరు గణేష్, కంగన్ హాల్ రమేష్ తదితరులను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులతో సమావేశం అనంతరం హారతి ఉత్సవ సమితి సభ్యులతో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ పవిత్రమైన జీవ నధులను స్మరించడం , పూజించడం వేద కాలం నుండి వస్తుందని వివాహ సమయంలోను, శుభకార్యాల సమయంలోనూ వేదమంత్రోచలన మధ్య నదీమ తల్లులను స్మరించుకోవడం ఆచారమన్నారు.పుణ్యనదుల ప్రాశాస్థాన్ని భావితరాలకు అందించుటకు గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హారతి ఉత్సవ సమితి సభ్యులతోపాటు కడియాల సుబ్రహ్మణ్యం,కరి వెద శ్రీనివాసరెడ్డి, దొంతుల నరసయ్య, బైరాగి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి మండలంలో వరి పంట కోత ప్రయోగాలు

ఎకరాకు దిగుబడి అంచనాల నమోదు



మేడిపల్లి,నవంబర్ 14 (జనంసాక్షి): జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని పొరుమల్ల, కట్లకుంట గ్రామాల్లో గణాంక శాఖ ఆధ్వర్యంలో వరి పంట కోత ప్రయోగాలు నిర్వహించారు.గణాంక అధికారి ఉమారాణి పర్యవేక్షణలో మెడిపల్లి మండల ప్రణాళిక మరియు గణాంక అధికారి (ఎంపిఎస్ఓ) సంపత్ గౌడ్ ఈ ప్రయోగాలను నిర్వహించారు.పొరుమల్ల గ్రామం: రైతు మాదం మహేష్ సాగు చేసిన కునారం 1638 రకం వరి పంటలో 5 మీటర్ల ఐ 5 మీటర్ల విస్తీర్ణంలో పంట కోత ప్రయోగం నిర్వహించగా, కోత అనంతరం 24.03 కిలోల ధాన్యం దిగుబడి నమోదైంది. దీని ఆధారంగా ఎకరాకు సుమారు 3,890.84 కిలోలు (38.91 క్వింటాళ్లు) దిగుబడి వస్తుందని అంచనా వేశారు.కట్లకుంట గ్రామం: రైతు నోముల లక్ష్మారెడ్డి సాగు చేసిన (హెచ్ఎంటి) రకం వరి పంటలో 5 మీటర్ల ఐ 5 మీటర్ల విస్తీర్ణంలో పంట కోత ప్రయోగం నిర్వహించగా, కోత అనంతరం 13.110 కిలోల ధాన్యం దిగుబడి నమోదైంది. దీని ఆధారంగా ఎకరాకు సుమారు 2,122.17 కిలోలు (21.22 క్వింటాళ్లు) దిగుబడి వస్తుందని అంచనా వేశారు.ఈ ప్రయోగాల ద్వారా వివిధ వరి రకాల దిగుబడి వివరాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, ప్రభుత్వానికి వ్యవసాయ గణాంక సమాచారాన్ని అందించడం జరుగుతుంది అధికారులు తెలిపారు.

నేడు మన ఊరు - మన కోచింగ్ సెంటర్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



మంథని, నవంబరు 14, (జనంసాక్షి) : రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహిస్తున్న మన ఊరు - మన కోచింగ్ సెంటర్ (పోలీస్ ఎస్ఐ / కానిస్టేబుల్ కోచింగ్) లో దాదాపు 120 రోజుల శిక్షణ పూర్తి కావస్తున్న సందర్భంగా, కోచింగ్ పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్స్ ను పంపిణీ చేయనున్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు మంథని శివ కిరణ్ గార్డెన్ లో జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయనున్నారు. కోచింగ్ విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

నేత కార్మికులకు ఉచిత కంటి పరిక్ష



సిరిసిల్ల టౌన్ నవంబర్ 14 (జనం సాక్షి)సిరిసిల్ల పట్టణంలోని టౌన్ క్లబ్‌లో శనివారం పుష్పగిరి ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పద్మశాలి నేత కార్మికులకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయ కులు చొప్పదండి ప్రకాష్ మాట్లాడు తూ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తనయుడు దుద్దిళ్ళ అనిరుద్ ఆధ్వర్యంలో ఈ కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేకించి నేత కార్మికులైన వారికి మాత్రమే ఈ కంటి పరీక్షల నిర్వహణ రూపొందించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వ హించి వ్యాధులను గుర్తించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందజేయనున్నట్లు క్యాంప్ ఆర్గనైజర్ దుద్దిళ్ల అనిరుధ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, తాటిపాముల దామోదర్, వైద్య శివప్రసాద్, సిరిసిల్ల రవీందర్, కూరపాటి శ్రీశైలం, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో సీనియర్ బిజెపి నాయకుడు గాండ్ల సంపత్ మృతి



జమ్మికుంట, నవంబర్ 14 (జనం సాక్షి):కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఏడవ వార్డు దుర్గా కాలనీకి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు గాండ్ల సంపత్ శనివారం తెల్లవారుజామున తన నివాసంలో ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందా రు.గాండ్ల సంపత్ మరణవార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు ,బంధువులు, స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆయన మృతి స్థానికులను, పరిచయస్తులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది .బీజేపీ నాయకుడిగా స్థానికంగా పరిచయం ఉన్న సంపత్ ఆకస్మిక మరణంతో పార్టీ శ్రేణుల్లోనూ విషాదం నెలకొంది.విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు,కార్యకర్తలు, స్థానికులు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. సంపత్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకున్నారు.సంపత్ మరణంకుటుంబానికి తీరని లోటు అని,ఆయన మరణం బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు



కమాన్ పూర్ నవంబర్ 14, (జనంసాక్షి) : నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ , ఉప సర్పంచ్ రఫీక్ సోహెల్ అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా సందర్భంగా ప్రత్యేక గ్రామ సభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నారుల బాలల ఎదుగుదలకు పౌష్టికాహారం తినిపించాలని అన్నారు. పిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని ఆశ వర్కర్లకు సూచించారు. యువత గంజాయి వైపు, సెల్ ఫోన్లకు బానిస కాకుండా చదువుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తుడిచర్ల రాము, ఎమ్మార్సీ టి. ప్రభాకర్ గుప్తా, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తో పాటు అధిక సంఖ్యలో చిన్నారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్నేహ సొసైటీలో బాలల దినోత్సవం వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్14 జనం సాక్షి:నగరంలోని స్నేహ సొసైటీలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుకే. రమేశ్, స్నేహ సొసైటీ కార్య దర్శి సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ కోశాధికారి తాటి సుధాకర్, వినయ, టాటా ఏఐఏ ప్రతినిధులు నరేష్ రావు శ్రావ ణి, మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు , సిబ్బంది, అంద ప్రత్యేక పాఠశాల విద్యార్థులు విద్యార్థుల సిబ్బంది దివ్యాంగ బాలల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మండల యాదవ సంఘం అధ్యక్షుడు

ఓరుపుల రాములు యాదవ్‌కు ఘన సన్మానం



ఇల్లంతకుంట నవంబర్ 14(జనంసాక్షి)ఇల్లంతకుంట మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఓరుపుల రాములు యాదవ్‌తో పాటు నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గాన్ని రామోజీపేట, తిప్పాపూర్ గ్రామ యాదవ సంఘాల సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఓరుపుల రాములు యాదవ్‌తో పాటు కార్యవర్గ సభ్యులకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం గౌరవ అధ్యక్షుడు మల్లేశం, ప్రధాన కార్యదర్శి అజయ్, కార్యదర్శి రాజయ్య, కార్యవర్గ సభ్యులు నరిగే శ్రీనివాస్ యాదవ్, జిల్లా ప్రచార కార్యదర్శి కేశవేణి శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.అలాగే రామోజీపేట గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు పలుమారి కొమురయ్య, ఉపాధ్యక్షుడు చెక్కపెల్లి కనుకయ్య, ప్రధాన కార్యదర్శి పలుమారి వంశీ, కార్యదర్శి కేశవేణి ఆంజనేయులు, క్యాషియర్ కేశవేణి నవీన్, సలహాదారుడు పలుమారి రవి, తిప్పాపూర్ గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు దాసరి లచ్చన్న, ఉపాధ్యక్షుడు సిరవేణి మహేష్, క్యాషియర్ దాసరి స్వామి, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు



రామగిరి, నవంబరు 14, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్లలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, సెంటనరీ కాలనీలోని హిల్-ఫోర్ట్ హై స్కూల్, బేగంపేటలోని సాయి ప్రగతి విద్యానికేతన్ లో స్వాతంత్ర భారత మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 138వ జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాలల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి భారతదేశ భావి పౌరులని, వారి ఉజ్వల భవిష్యత్తుకు చక్కటి విద్యతో పాటు నైతిక విలువలు అవసరమని, అవి తమ పాఠశాలల్లో అందుతున్నాయని అన్నారు. వ్యాస రచన, చిత్రలేఖనం, పాటల పోటీలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కూనీపూర్‌లో భూముల రీసర్వేను పరిశీలించిన కలెక్టర్

పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14 జనం సాక్షి: జిల్లాలో భూముల రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తూ, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. వర్ని మండలం కూనీపూర్ గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే బృందాలు చేపడుతున్న కొలతల విధానం, సరిహద్దుల నిర్ధారణ, రికార్డుల పరిశీలన తదితర అంశాలను క్షుణ్ణంగా గమనించి, అధికారులకు సూచనలు చేశారు. ఈ ప్రక్రియకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ చేసే సమయంలోనే సమాంతరంగా ప్రభుత్వ భూముల సర్వేను సైతం చేపట్టి హద్దులను నిర్ణయించి పక్కాగా గుర్తులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫారెస్టు భూముల సర్వే ప్రక్రియను అటవీ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించాలని అన్నారు.తప్పిదాలకు తావులేకుండా వేగవంతంగా రీ సర్వే జరిపిన సర్వేయర్లను ఎంపిక చేసి నగదు పారితోషికాలు అందజేస్తామని ప్రకటించారు. ఈ నెలాఖరు లోపు నిర్దేశిత లక్ష్యాలను అధిగమించిన వారికి మొదటి బహుమతి కింద రూ. 10వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 5వేలు, తృతీయ స్థానంలో నిలిచిన వారికి రూ. 3వేలు, నాలుగు, ఐదవ స్థానంలో ఎంపికైన వారికి రూ.2వేలు, వేయి రూపాయల నగదు పారితోషికం అందజేస్తామని అన్నారు. గడువు సమీపిస్తున్న దృష్ట్యా సెలవు దినాలలో సైతం రీ సర్వే ప్రక్రియను కొనసాగించాలని, తాను కూడా క్షేత్రస్థాయి పరిశీలనలు జరుపుతానని కలెక్టర్ స్పష్టం చేశారు.భూ యజమానులు, రైతులు కూడా భూ రీసర్వే ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరించాలని, ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రీసర్వే పనుల్లో ఖచ్చితత్వం, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. తద్వారా భూ వివాదాలు సమసిపోయి, రైతులకు వారి భూములపై ఖచ్చితమైన హక్కుల నిర్ధారణ అవుతుందన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రాజాగౌడ్, బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, వర్ని తహసీల్దార్ ప్రశాంత్, స్థానిక సర్పంచ్ లక్ష్మణ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

కూచిరాజ్‌పల్లిలో సంపూర్ణ మద్యపాన నిషేధం విధించిన గ్రామ ప్రజలు

గ్రామ కమిటీ ప్రజలందరి సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం



మంథని, నవంబర్ 14, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు కూచిరాజ్ పల్లిలో గ్రామ ప్రజలందరి సమక్షంలో శనివారం గ్రామ కమిటీ పెద్దలు, పార్టీలకు అతీతంగా ఏక పక్ష నిర్ణయం తీసుకొని వారి ఆధ్వర్యంలో సంపూర్ణ మద్యపాన నిషేధం విధించారు. గ్రామ కమిటీ తీర్మానం, నిబంధనకు కట్టుబడి ఎవ్వరు కూడా బెల్టు షాపులు నిర్వహించవద్దని వారు ఏకగ్రీవ తీర్మానం చేసి, మంథని ఎక్సైజ్ అధికారికి వినతి పత్రం కూడా అందజేసి సహకారం అందించాల్సిందిగా ఎక్సైజ్ సిబ్బందిని వారు కోరారు. గ్రామంలో బెల్టు షాపులు నిర్వహించడం వల్ల ప్రజలు మద్యానికి బానిసై గ్రామంలో ఉన్న యువత, ప్రజలు, మహిళలు సైతం మద్యానికి బానిసై, విచక్షణ, ఆలోచన జ్ఞానాన్ని మరిచి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ, పెడదారి పడుతున్నారని వారు అన్నారు. బెల్టు షాపుల్లో అమ్మే కల్తీ మద్యాన్ని సామాన్య ప్రజలు సేవించడం వల్ల వారి ఆరోగ్యం చెడిపోతుందని, రోజంతా కూలి పని చేసుకొని సంపాదించిన డబ్బులను కుటుంబ పోషణకు వాడకుండా, తాగుడుకు ఖర్చు పెడుతూ ఆర్థికంగా సైతం నష్టపోతున్నారని వారు అన్నారు. గ్రామంలో ముఖ్యంగా ఈ బెల్ట్ షాపులు నిర్వహించడం వల్ల మద్యం రాత్రి, పగలు తేడా లేకుండా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండడంతో విపరీతంగా మద్యం తాగుతూ కుటుంబాల్లో గొడవలకు కూడా దారి తీస్తున్నాయి. ఈ సమస్యలు అన్నింటిని దృష్టిలో ఉంచుకొని బెల్ట్ షాపులను సహించే ప్రసక్తి లేదన్నారు. గ్రామ కమిటీ నిబంధనలు అతిక్రమించి గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మినచో, మద్యం షాపుల దగ్గర వెళ్లి మద్యం సేవించిన ఎడల వారిపై లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని గ్రామ కమిటీ తీర్మానం చేశారు. ఆ జరిమానా డబ్బులను గ్రామ అభివృద్ధికి వినియోగిస్తామని వారు తెలిపారు. అంతేకాకుండా ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించి చట్టరీత్యా చర్యలు సైతం తీసుకోవడం జరుగుతుందని గ్రామ ప్రజలందరూ హెచ్చరించారు. కావున గ్రామ ప్రజలందరి మేలు, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చేసిన నిర్ణయానికి ప్రజలందరూ ఈ నిబంధనలకు కట్టుబడి సహకరించాలని గ్రామ కమిటీ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు దాసరి రాజయ్య సభ్యులు కామణి రమేష్, మాదేశి శ్రావణ్ కుమార్, అంబటి నర్సింగ్, మిట్టపల్లి కిషోర్, నాగేల్లి జానీ, దూడపాక శ్రీధర్, నక్క వివేక్, అంబటి కొమురయ్య, అంబటి సదానందం, లోడీ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ మాదేశి పద్మ, యూత్ సభ్యులు అంబటి సాయి, దాసరి కుమార్, కామణి వెంకటేష్, వేముల మధు, కామణి పవన్, మాదేశి మహేష్ కుమార్ పాల్గొన్నారు.

గన్నేరువరంలో ఘనంగా బాలల ప్రత్యేక గ్రామ సభ



గన్నేరువరం, నవంబర్ 14 (జనంసాక్షి): గన్నేరువరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల ప్రత్యేక గ్రామ సభ ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సభకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గన్నేరువరం గ్రామ సర్పంచ్ రంగనవేణి లచ్చనర్సు, కార్యదర్శి గుడిపెల్లి వెంకటరెడ్డి, హాజరయ్యారు. సర్పంచ్ మాట్లాడుతూ.. పిల్లలే భవిష్యత్తు భారతదేశానికి పునాది అని సర్పంచ్ రంగనవేణి లచ్చనర్సు అన్నారు. పిల్లలకు చదువుతో పాటు మంచి సంస్కారం, క్రమశిక్షణ ఎంతో అవసరమని తెలిపారు. గ్రామంలో పిల్లలకు ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు పంచాయతీ ఎప్పుడూ ముందుంటుందని హామీ ఇచ్చారు. బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు.కార్యదర్శి గుడిపెల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మొదటి ప్రోగ్రాం బాలల ప్రత్యేక గ్రామ సభ అని అన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవం రోజున ఈ ప్రత్యేక గ్రామ సభ జరుగుతుందని తెలిపారు. పిల్లలు తమ గ్రామ సమస్యలను, పాఠశాల సమస్యలను నేరుగా సర్పంచ్, అధికారుల దృష్టికి తీసుకురావడానికే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. బాలల హక్కులు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో పారిశుధ్యం, మంచినీటి సౌకర్యంపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. చివరిగా విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కారోబార్ జువ్వాడి మాధవరావు, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్ధార్థ విద్యాలయంలో బాలల దినోత్సవం

వివిధ నృత్యాలు, ఆటపాటలతో సాంస్కృతి కార్యక్రమాలు



భిక్కనూరు నవంబర్ 14 (జనంసాక్షి):భిక్కనూరు మండల కేంద్రంలో భారత తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని శనివారం సిద్ధార్థ విద్యాలయంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పలు గ్రామాలలో కొనసాగిన బాలల గ్రామసభలు

సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన విద్యార్థులు



పెద్ద కొడప్గల్ నవంబర్ 14 (జనంసాక్షి): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో శనివారం బాలల దినోత్సవం సందర్భంగా బాలల గ్రామసభలు నిర్వహించారు. సముందర్ తాండ గ్రామంలో సర్పంచ్ హారిక అధ్యక్షతన బాలల సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, పంచా యతీ కార్యదర్శులు శివాజీ, గీత, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నారాయణ ప్రీమియర్ లీగ్ పోటీలు

నారాయణ విద్యాసంస్థల జిఎం. గోపాల్ రెడ్డి



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 14 (జనంసాక్షి) : కరీంనగర్ జోన్ పరిధిలోని నారాయణ పాఠశాలల విద్యార్థులకు నగరంలో అట్టహాసంగా నారాయణ ప్రీమియర్ లీగ్ ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. నారాయణ విద్యాసంస్థల జిఎం గోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం క్రీడల్లో పాల్గొన్న విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి, కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ సెక్రెటరీ బన్సిలాల్, ఎచ్ఆర్ మౌళి, డిజిఎం వెంకట రమణ రెడ్డి, ఏజిఎం చైతన్య రావు, ఆర్ఐ సత్యం రావు, పాఠశాలల ప్రిన్సిపాల్ లు, అకడమిక్ డీన్ లు, ఏవోలు పాల్గొన్నారు.

మేడి సురేష్‌కు డాక్టరేట్ అవార్డు ప్రధానం



ముస్తాబాద్ నవంబర్ 14(జనం సాక్షి)ముస్తాబాద్ మండలం గూడెం గ్రామం చెందిన మేడి సురేష్ సామాజిక సేవకు అరుదైన గౌరవం లభించింది, మ్యాజిక్ బుక్ రికార్డ్ ఫౌండేషన్ ఢిల్లీ చంద్రప్రాల్ గారి చేతుల మీదుగా సామాజిక సేవా రంగంలో ఆయన అందించిన విశేష సేవలు సమాజానికి చేసిన కృషిని గుర్తిస్తూ ప్రతిష్టాత్మకమైన గౌరవ డాక్టరేట్ హానరారి డాక్టరేట్ అవార్డు ప్రధానం చేశారు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత 15 సంవత్సరాల నుండి మేడి సురేష్ అనేక సేవలు చేస్తూ ప్రభుత్వం గుర్తింపుతో పాటు ప్రైవేట్ నాయకులతో గుర్తింపు తెచ్చుకున్నారు, ఆయన చేసినటువంటి సేవలను పలువురు చర్చించుకుంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో డాక్టర్ విజయలక్ష్మికి సన్మానం



ఆర్మూర్,నవంబర్ 13 (జనంసాక్షి):నషా ముక్త్ భారత్ లక్ష్యంగా భీమవరం నుంచి ఢిల్లీ వరకు సైకిల్ యాత్ర చేపట్టిన డాక్టర్ ఇందుకూరి విజయలక్ష్మి ఆర్మూర్‌లో పర్యటించారు.సైకిల్ యాత్రలో భాగంగా ఆర్మూర్ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో నషా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించి,విద్యార్థులకు డ్రగ్స్, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని,ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని అవగాహన కల్పించారు.అనంతరం విశ్వ హిందూ పరిషత్ ఆర్మూర్ నగరం ఆధ్వర్యంలో డాక్టర్ ఇందుకూరి విజయలక్ష్మిని ఘనంగా సన్మానించి,ఆమె చేపట్టిన సైకిల్ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నగర సంఘ చాలక్ పోల్కం నారాయణ,జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్,జిల్లా విశేష సంపర్క ప్రముఖ్ అల్లపూర్ అక్షయ్,నగర ఉపాధ్యక్షులు గంజాల ప్రేమ్,సురక్ష ప్రముఖ్ ప్రవీణ్, సత్సంగ్ ప్రముఖ్ యోగేష్,బలోపాసన ప్రముఖ్ సాయి, బజరంగ్ రిషి తదితర బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అలరించిన రంగనాథ్ ఇంద్రజాల దర్శన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్14 జనం సాక్షి:నగరంలోని క్యూట్ కిడ్స్ కాన్వెంట్ స్కూల్ ఆవరణలో "బాలల దినోత్సవం" సందర్భంగా నిర్వహించిన జాదూ యుగంధర్ రంగనాథ్ ఇంద్రజాల ప్రదర్శన ఆద్యంతం అలరించింది. పాఠశాల యజమాన్యం రఘు ఆధ్వర్యంలో ఇంద్రజాల ప్రదర్శన ప్రారంభమైనది మొదలు చివరి వరకు పిల్లల చప్పట్లు కేరింతలతోటి స్కూల్ ప్రాంగణమంతా మార్మోగింది. ప్రదర్శనలో రంగనాథ్ పిల్లలు అలవర్చుకోవాల్సిన మంచి అలవాట్ల గురించి మ్యాజిక్ తో వివరించారు. బాగా చదువుకుంటే డబ్బు సంపాదించడం సులభమే అని రూపాయల వాన కురిపించారు. ఒక కాళీ ఫోటో ఫ్రేమ్ ని చూపించి అందులో క్షణాల్లో జవహర్లాల్ నెహ్రూ ఫోటో తెప్పించి ఆశ్చర్యపరిచారు. చిన్నపిల్లల గుర్తులేని వారు ఏది ఇచ్చినా తినవద్దు, తాగవద్దు అని కూల్ డ్రింక్స్ తో మ్యాజిక్ చేశారు. నాలుగు రంగు సిల్క్ చూపించి రెండు పెద్ద రంగులపూలుగా మార్చేశారు. పిల్లలు బాల్యం నుంచే క్రమశిక్షణతో ఉంటే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. ఇలా ఎన్నో అంశాలతో పిల్లల్ని ఆశ్చర్యపరిచిన రంగనాథ్ ను రఘు నేతృతంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం కార్తీక్, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన లింబాద్రిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం



భీమ్గల్ నవంబర్ 14 జనం సాక్షి:ఈరోజు రెండవ శనివారము కార్తీక మాసం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా కాలినడకన గుట్టపైకి చేరుకున్నారు. భీంగల్ మండలమే కాక చుట్టుపక్కల మండలాల భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు ప్రత్యేక పూజలు నిర్వహించారు."గోవిందా... గోవిందా..." నామస్మరణలతో గుట్ట ప్రాంతమంతా మార్మోగిపోయింది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు మాట్లాడుతూ..... మా ఇంటి దైవంగా భావించే లింబాద్రి లక్ష్మీనరసింహ స్వామి కోరుకున్న మొక్కులు నెరవేరుతున్నాయని మేము ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో గుడికి వచ్చి స్వామివారి దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నామని మాకు మా కుటుంబ సభ్యులకు అంత మంచి జరుగుతుందని సంతోషంతో వ్యక్తం చేశారు. భీంగలే కాకుండా కామారెడ్డి నిజాంబాద్ జగిత్యాల కోరుట్ల జిల్లా నుండి అధికంగా వచ్చారు ఏ అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాటు చేశామని ఆలయ ధర్మకర్త నంబి పార్థసారథి తెలిపారు

అడవి లింగాల్‌లో బాలల దినోత్సవ ప్రత్యేక గ్రామసభ

బాలల హక్కులపై అవగాహన



ఎల్లారెడ్డి జనం సాక్షి అక్టోబర్ 14:ఎల్లారెడ్డి మండలం అడవి లింగాల్ గ్రామపంచాయతీలో శనివారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా పిల్లలకు వారి తల్లిదండ్రులకు బాలల హక్కుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి బిడ్డకు విద్య, ఆరోగ్యం, రక్షణ, ఆటపాటలు, తన అభిప్రాయాన్ని చెప్పే హక్కు ఉందని నిర్వాహకులు వివరించారు.బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, పిల్లలపై వేధింపులను అరికట్టడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, పిల్లలను ప్రేమతో పెంచుతూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగలి సంతోష్ ఉపసర్పంచ్ సల్మాన్ రాజ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కోరన్ పల్లి శ్రీనివాస్ వార్డు మెంబర్లు,కుంచం పోశయ్య, దత్తు,దేవదాస్ పంచాయతీ కార్యదర్శి లావణ్య,అంగన్వాడీ టీచర్ శిరీష ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కానీరామ్, గ్రామస్తులు, తల్లిదండ్రులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.

కాటేపల్లిలో నెహ్రూ జయంతి వేడుకలు



పెద్ద కొడప్గల్ నవంబర్ 14 (జనంసాక్షి): మండలంలోని కాటేపల్లి గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తొలి ప్రధాని, స్వాతంత్ర సమర యోధుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్ మాట్లాడుతూ.. చిన్నారులే దేశ భవిష్యత్తుకు పునాదులని, వారి విద్య, వికాసం, ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. పిల్లలపై అపారమైన ప్రేమాభిమానాలు చూపిన నెహ్రూ సేవలను, ఆశయాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సర్వగల్ల రవీందర్, కాంగ్రెస్ నాయకులు మొగలాగౌడ్, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సమస్యలపై పిలుపు

పిలుపు పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రముఖ కవి రచయిత గాయకుడు గఫూర్ శిక్షక్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్14 జనం సాక్షి:నగరంలోని ప్రముఖ కవి రచయిత బి ప్రేమ్ లాల్ సామాజిక సమస్యలపై ర చించిన కవిత సంపుటిలో నీటి సంరక్షణ పర్యావరణ పరిరక్షణ ఎల్ నినో ప్రభావం భవిష్యత్తు తరాలు ఈ విషయ మై జాగ్రత్తలను తన కవితల ద్వారా వివరించిన తీరు చాలా బాగుందని కవితలన్నీ సామాజిక సమస్యలను విశ్లేషిస్తున్నాయని ప్రముఖ కవి రచయిత గఫూర్ శిక్షక్ అన్నారు. తెలంగాణ రచయితల వేదిక నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలోశనివారం స్థానిక కేర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో బి ప్రేమ్ లాల్ రచించిన కవితా సంపుటి పిలుపు పుస్తకాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పుస్తకము లో పర్యావరణ పరిరక్షణ జల సంరక్షణ యువతకు సూచించే దిశా నిర్దేశం సమాజంలోని రుగ్మతలను తొలగించే విధంగా అన్ని కవితలు ఆలోచింపజేస్తున్నాయని పిలుపు సమాజానికి ఒక పిలుపుగా నిలుస్తుంది అని పుస్తకానికి పెట్టిన శీర్షిక సామాజిక ప్రతిబింబంగా నిలుస్తున్నాయని అన్నారు. పుస్తక రచయిత ప్రేమ్ లాల్ మాట్లాడుతూ నీటిని సంరక్షించుకోవాలని ప్రస్తుత ఎల్ఈనో ప్రభావం తీవ్ర రూపం దాల్చకముందే సమాజం మేల్కోవాలని అన్నారు ఇలాంటి విషయాలను ఈ పుస్తకంలో తెలియజేశానని అన్నారు.ఈ కార్యక్రమంలో సాహితీ అభిమానులు మురళి. మౌనిక విక్రమ్ రాజేందర్ ప్రవీణ్ సురేష్ నరేష్ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

కన్నాలలో బాల గ్రామ సభ

మంథని, నవంబరు 14, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మండలం కన్నాల గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ఆధ్వర్యంలో బాల గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో గ్రామ పంచాయతీ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా అరికట్టడం గ్రామంలోని ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకుని నిరోధించాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కీర్తన, ముసుకుల కృష్ణవేణి, చంద్ర పద్మ, రామగిరి సంపత్, పంచాయతీ కార్యదర్శి కేశెట్టి మధుకర్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళా గ్రూపు సభ్యులు, గ్రామస్తులు సుధాకర్, సదయ్య, రాములు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు రాహుల్ గాంధీ

మంత్రి శ్రీధర్ బాబు స్వాగతం



మంథని, నవంబరు 14, (జనంసాక్షి): భారత్ సమ్మిట్ లో పాల్గొనేం దుకు హైదరాబాద్‌కు విచ్చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఘన స్వాగతం పలికారు. ఆయనను తెలంగాణకు స్వాగతిం చడం ఆనందంగా ఉందన్నారు. సమ్మిట్ లో జరగనున్న ముఖ్యమైన చర్చలు, సంప్రదింపుల కోసం ఎదురుచూస్తున్నాను" అని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



మంథని, నవంబర్ 14, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఉప్పట్ల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు గోదావరిఖనీ వాసవి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాశీపేట వెంకటమ్మ మాట్లాడుతూ.. విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయం అన్నారు. ఇదే విధంగా మరింత సహకారం అందించాలని కోరారు. క్లబ్ అధ్యక్షుడు రాహుల్ మాట్లాడుతూ.. క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం శిరీష, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా బాలల ప్రత్యేక గ్రామసభలు



గంభీరావుపేట, నవంబర్ 14, జనం సాక్షి:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలల ప్రత్యేక గ్రామసభలు ఘనంగా నిర్వహించారు.గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నేటి బాలలే రేపటి పౌరులని పేర్కొన్నారు. బాలల హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం, బాలల భద్రత, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన తదితర అంశాలపై చర్చించారు. బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి, వార్డు సభ్యులు , ఎగదండి స్వామి, అర్జున్, గ్యార దేవరాజు, వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, బాలబాలికలు పాల్గొన్నారు.

మంద జనార్ధన్, బిజెపి భరత్ రెడ్డిలవల్ల నా కుటుంబానికి పాణహాని



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14 జనం సాక్షి:నవీపేట్ గ్రామానికి చెందిన మంద స్వరూపరాణి భర్త మంద శ్రీనివాస్ శనివారం ప్రెస్ క్లబ్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.ఓమయ్య, సిపిఐ జిల్లా నాయకులు వై.రాజిరెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రెస్మీట్లో మంద.స్వరూప రాణి మాట్లాడుతూ మాకు ఉన్నటువంటి ఉమ్మడి ఆస్తి నవీపేట్ లో వ్యవసాయ భూమి మూడు ఎకరాలు ఒక గుంట మరియు నవీపేట్ బస్టాండ్ పక్కన ప్రక్కన గల మడిగే కు సంబంధించి 2019లో పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం నవీపేట్ బస్టాండ్ లో ఉన్న రెండు మడిగలు చెరొకటి రావడం జరిగింది మా వాటాకు వచ్చిన మడిగేలో 2019 నుండి కిరాయికి ఇచ్చుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాము ఇట్టి మడిగేలో గతంలో ఉన్న బంగారం వ్యాపారి దుర్గా సింగ్ మడిగేను ఖాళీ చేయడంతో టిఫిన్ సెంటర్ వారికి ఇద్దామని మడిగే శుభ్రపరుస్తున్న సమయంలో ఈ మడిగే కూడా నాదేనని 2019లో జరిగిన ఒప్పందం తప్పని మా బావ అయినా మంద జనార్ధన్ నాపై గ్రామపంచాయతీలో దాడి చేయడం జరిగింది మరియు మంద జనార్ధన్, బిజెపి భరత్ రెడ్డి ఆయన అనుచరులతో కొత్తగా నాకు సంబంధించిన మడిగే వద్దకు వచ్చి నన్ను బెదిరించడం జరిగింది కిరాయికి వచ్చే వారిని బెదిరిస్తూ నన్ను నా భర్త మంద శ్రీనివాస్ ను చంపుతానని బెదిరిస్తున్నారు వీరి వల్ల మాకు ప్రాణహాని ఉన్నది ఇప్పటికే నవీపేట్ పోలీస్ స్టేషన్లో నాపై దాడి చేసిన బిజెపి భరత్ రెడ్డి, మంద జనార్ధన్ ల వల్ల మాకు ప్రాణహాని ఉన్నదని దరఖాస్తు ఇచ్చినప్పటికీ వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు కావున నిజామాబాద్ సిపి గారు చొరవ చూపి నా కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నా మన్నారు.

హాస్టల్ విద్యార్థుల పొట్టకొట్టే విధానాలకు స్వస్తి పలకాలి

విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్ఎఫ్ఐ డిమాండ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14 జనం సాక్షి: సంక్షేమ హాస్టళ్లలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'సెంట్రల్ పర్చేసింగ్' విధానాన్ని మరియు 'ఫేస్ రికగ్నిషన్ సిస్టం' ను తక్షణమే రద్దు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు దీపిక అధ్యక్షతన వివిధ విద్యార్థి సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందని ద్రాక్షగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.సెంట్రల్ పర్చేసింగ్ విధానం అమలైతే సరుకులలో నాణ్యత పూర్తిగా లోపించడమే కాకుండా, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగే ప్రమాదం ఉందని విగ్నేష్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు సెంట్రల్ పర్చేసింగ్‌పై సరైన విధివిధానాలు రూపొందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. పాత పద్ధతిలో ఉన్న 'డిస్ట్రిక్ట్ పర్చేసింగ్ కమిటీ' ద్వారానే సరుకుల కొనుగోలు జరిపి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆయన స్పష్టం చేశారు.మరోవైపు, ఫేస్ రికగ్నిషన్ సిస్టం పేరుతో విద్యార్థులకు రావాల్సిన మెస్ ఛార్జీలను తొలగించే కుట్రను రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే మానుకోవాలని విగ్నేష్ హితవు పలికారు. ఎఫ్ఆర్ఎస్ విధానం వల్ల విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, హాస్టల్ వార్డెన్లపై అదనపు పనిభారం పడుతోందని అన్నారు. జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లకు తక్షణమే పక్కా భవనాలను నిర్మించాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుబోధ్, జిల్లా కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, జాతీయ కన్వీనర్ మైత్రి రాజశేఖర్, తెలంగాణ కో-ఆర్డినేటర్ శ్రీధర్ బట్టు, జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, జిల్లా గర్ల్స్ కన్వీనర్ హాసిని, నగర ఉపాధ్యక్షుడు శ్రీకర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగేంద్ర, ఎస్ఎఫ్ఐ నాయకులు యశ్వంత్, నాగరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మంథని డివిజన్‌లో 2,301 మందికి నూతన చేయూత పెన్షన్లు మంజూరు

రెండు రోజుల్లో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రొసీడింగ్‌ల అందజేత



మంథని , నవంబరు 14, (జనంసాక్షి) : చేయూత పథకం కింద పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ లో 2031 నూతన చేయూత పెన్షన్ల ను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలు విడుదలయ్యాయి. మంథని డివిజన్ పరిధిలో మంథని మున్సిపల్ తో పాటు మంథని, ముత్తారం, రామగిరి, కమాన్ పూర్ మండలాల్లో కలిపి మొత్తం 2,301 మందికి పెన్షన్లు మంజూరు కాగా, మొత్తం మొత్తం రూ. 55,88,816 గా ఉంది. మండలాల వారిగా చూస్తే కమాన్ పూర్ మండలానికి 407, మంథని 732, మంథని (మున్సిపాలిటీ)222, ముత్తారం (మంథని)373, రామగిరి 567లుగా ఉన్నాయి. కేటగిరీల వారీగా చూస్తే.. వితంతువు పింఛన్లు 1,316, వికలాంగుల పింఛన్లు 475, కల్లు గీత కార్మికులు 238, ఒంటరి వివాహిత మహిళలు 192, ఒంటరి అవివాహిత మహిళలు 37, స్పెజ్ కేసులు(వితంతువు) 39, నేత కార్మికులు 4 గా ఉన్నాయి. కాగా నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను రెండు రోజుల్లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

అగ్నిమాపక శాఖ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం

రాష్ట్ర స్థాయి పదవుల్లోనూ జిల్లా ప్రతినిధులకు సముచిత స్థానం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14 జనం సాక్షి:తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక, అత్యవసర సేవల సంఘం నిజామాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎనుకున్నారు. అగ్నిమాపక శాఖ ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం మరియు ఉద్యోగుల ఐక్యతే ధ్యేయంగా ఈ కార్యవర్గం పనిచేస్తుందని సంఘం ప్రతినిధులు స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షుడిగా పి. వంశీకృష్ణ రెడ్డి (బోధన్), వర్కింగ్ ప్రెసిడెంట్లుగా కె. ప్రశాంత్ గౌడ్, ఎ. సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా ఇ. రంజిత్ (బాల్కొండ) నియమితులయ్యారు. అలాగే సంయుక్త కార్యదర్శులుగా బి. సురేష్ (నందిపేట్), కె. సురేందర్ (నిజామాబాద్), కోశాధికారిగా ఇ. సాయిలు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా టి. యేసురత్నం బాధ్యతలు స్వీకరించారు.ఇదే విధంగా రాష్ట్ర తాత్కాలిక కార్యవర్గంలోనూ నిజామాబాద్ జిల్లా ప్రతినిధులకు కీలక బాధ్యతలు దక్కాయి. రాష్ట్ర అధ్యక్షుడి సలహాదారుడిగా దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పి. శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా ఎన్. ఆనంద్, కోశాధికారిగా కె. కృష్ణ నియమితులైనట్లు ప్రతినిధులు వెల్లడించారు. సమస్యల పరిష్కారమే లక్ష్యం.అగ్నిమాపక సిబ్బంది ఎదుర్కొంటున్న పదోన్నతులు, సీనియారిటీ, సర్వీస్ నిబంధనలు, ఉద్యోగ భద్రత, సంక్షేమం వంటి వివిధ సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని నాయకులు తెలిపారు. అగ్నిప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిస్వార్థ సేవనందిస్తున్న అగ్నిమాపక సిబ్బందికి తగిన గుర్తింపు, గౌరవం, న్యాయం అందేలా చూస్తామని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని అగ్నిమాపక కేంద్రాల సిబ్బందిని ఒకే వేదికపైకి తీసుకొచ్చి, ఐక్యతతో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పాటుపడతామని వారు పునరుద్ఘాటించారు.

నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని, జనంసాక్షి:భారతదేశ తొలి ప్రధానమంత్రి, ఆధునిక భారత నిర్మాణ శిల్పి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు ఎండి ముస్తఫా ఆధ్వర్యంలో శనివారం జవహర్ నగర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో జవహర్‌లాల్ నెహ్రూ చేసిన సేవలు చిరస్మరణీయమని, స్వాతంత్ర్యం అనంతరం దేశ అభివృద్ధికి పునాదులు వేసి ఆధునిక భారత నిర్మాణానికి విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాదం, శాస్త్రీయ దృక్పథం, సమానత్వ భావనలకు నెహ్రూ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు.ముఖ్యంగా దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని నమ్మిన నెహ్రూ, పిల్లలపై అమితమైన ప్రేమను చూపించారని, అందుకే ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నెహ్రూ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ కావాలని పాదయాత్ర



ముస్తాబాద్ నవంబర్ 14 (జనం సాక్షి)తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ పాదయాత్ర కార్యక్రమం బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు కొమ్మేట రాజు , కంచం నర్సింలు గన్నేస్వామి, జాంగిర్, పరిదిపేట వెంకటేష్ మామిడ్ల దేవరాజు,పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు4వ రోజు రాజుపేట నుండి పాదయాత్రలో భాగంగాపాదయాత్ర లో దర్శించుకునే పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంతఈ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. కొండ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని యావత్ తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు, తెలంగాణ కోసం తెలంగాణ ప్రజల కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన ఘనత కేసఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చి పెడితే ఎవరో వచ్చి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతూ ప్రజలను మాయమాటలు చెప్పి ప్రభుత్వాన్ని చేతబట్టి ప్రజలను నిలువెల్లా మోసం చేస్తూ కాలయాపన చేస్తున్న నాయకులకు గుణపాఠం చెప్పడానికే మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్ కావాలని ఈ పాదయాత్ర నిర్వహించినట్లు తెలిపారు.

రసమయికి కాంగ్రెస్ నేతల స్ట్రాంగ్ కౌంటర్

10 ఏళ్లు ఏం చేశారో చెప్పండి.. బహిరంగ సవాల్



గన్నేరువరం, నవంబర్ 14 (జనంసాక్షి)మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నిన్న విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేతలు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్కు ఉపేందర్ రెడ్డి,డీసీసీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాతంగి అనిల్ గన్నేరువరంలో మాట్లాడుతూ రసమయిపై విమర్శల వర్షం కురిపించారు. బొడ్డు సునీల్ మాట్లాడుతూ...కాంగ్రెస్ తెచ్చింది కరువు కాదని, ఎల్ నినో ప్రభావంతో వచ్చిన కరువు, కరోనా వచ్చిందని, కానీ కెసిఆర్ ప్రభుత్వం తెచ్చిన కరోనా అని అన్నారు. కరోనా సమయంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, దీనికి కెసిఆర్ కారణమా? ఇది బిఆర్ఎస్ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయో లేదో చూడాలి తప్ప, విమర్శలు చేయడం సరికాదని ఘాటుగా హెచ్చరించారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, గన్నేరువరం మండలంలో ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదని అన్నారు. గత ప్రభుత్వంలో మీరేమైనా ఇండ్లు ఇచ్చారా? అని ప్రశ్నించారు.రేషన్ కార్డులు ఇచ్చాం, సన్న బియ్యం ఇచ్చాం, విద్యార్థులకు టిఫిన్ అందజేస్తున్నాం, ఒక్కొక్కటి చేసుకుంటూ వెళ్తున్నామని చెప్పారు. 10 ఏళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లైనా ఇచ్చారా? ఈ గన్నేరువరం మండలంలో ఏ మొఖం పెట్టుకొని తిరుగుతున్నారని నిలదీశారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్




అంతర్గాం, జనంసాక్షి :రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం మండల పరిధిలో రైతుల సంక్షేమం, వారి పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాగూర్, ఆయన సతీమణి మనాలి ఠాగూర్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అంతర్గాం మండలంలోని పెద్దంపేట, గోలివాడ, ముర్మూర్, ఎల్లంపల్లి, బ్రాహ్మణపల్లి, ఆకనపల్లి, పొట్యాల, ఈసంపేట, ఏక్లాస్‌పూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూరైతులకు మద్దతుగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని రైతులకు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని అలాగే రైతుల పండించిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లోనే విగ్రహించాలని సూచించారు. కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వడ్లకు మద్దతు ధరలు తో పాటు క్వింటలకు 500 బోనస్ ఉన్నట్టు వెల్లడించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఎల్ వినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందని అసెంబ్లీలో వారి సాగుకు బదులుగా మొక్కజొన్న శనగ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు. ఈ కేంద్రాల ద్వారా రైతులు తాము పండించిన ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకునే అవకాశం కలుగుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు అండగా ఉంటూ వారి కష్టానికి తగిన ప్రతిఫలం అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రైతులు కార్యకర్తలు ప్రజలు తదితరులు ఉన్నారు.

జిల్లా స్థాయికి ఎంపికైన రుద్రంగి కృష్ణవేణి విద్యార్థిని దీక్షిత



రుద్రంగి, నవంబర్ 14 (జనం సాక్షి)రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని నారవేణి దీక్షిత జిల్లా స్థాయికి ఎంపికైంది.ఈ నెల 12 న ఎన్నికల సాక్షరత క్లబ్‌లు ఆధ్వర్యంలో, జిల్లా పరిపాలన, ఎన్నికల విభాగం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రతిభ కనబరిచింది. జిల్లా స్థాయి ఎంపికలో 10 మంది విద్యార్థుల జాబితాలో చోటు దక్కించుకున్న పాఠశాల విద్యార్థినిగా నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్, కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, యాజమాన్యం తీపి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగ నరసయ్య, పడాల సురేష్,ఉపాధ్యాయులు విద్యార్థిని దీక్షితను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థయిలో ప్రతిభ కనబరిచి ఎన్నిక కావాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

సైదాపూర్ మండలాన్ని కరువు మండలంలో ప్రకటించాలి



సైదాపూర్ నవంబర్ 14 (జనం సాక్షి) మండలంలోని బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు చల్మల రాజేశ్వర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి పైడిపల్లి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం రోజున సర్పంచ్లు మాజీ ప్రతినిధులు మాట్లాడుతూ సైదాపూర్ మండల పర్యటనకు విచ్చేస్తున్న హుస్నాబాద్ శాసనసభ్యులు, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ సైదాపూర్ మండల ప్రజలు, మెట్ట ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న కీలక సమస్యలను మీ దృష్టికి తేవాలని.సైదాపూర్, మండలన్నీ కరువు మండలశీగా ప్రకటించే విషయంపై స్పష్టమైన ప్రకటన చేయాలని భారత రాష్ట్ర సమితి మండల శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నాము.

పారమిత విద్యాసంస్థల్లో బాలల దినోత్సవ వేడుకలు



కరీంనగర్ కల్చరల్, నవంబర్ 14,(జనం సాక్షి):పారమిత విద్యాసంస్థల్లో బాలల దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా,ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ వేడుకల్లో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు,రశ్మిత,వినోద్ రావు,రాకేశ్,వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు,ప్రధానోపాధ్యాయులు బాలాజీ,ప్రశాంత్, కవిత,శ్రీకర్,గోఎ కృష్ణ,సమన్వయకర్తలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

నేటి నుండి చందనోత్సవం

60 ఏళ్లత తర్వాత స్వామివారి చందన తొలగింపు



మల్యాల నవంబర్ 14 (జనం సాక్షి) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు దేవస్థానంలో నేటి (నవంబర్ 15 వ తేదీ) ఆదివారం నుండి అపూర్వ ఘట్టం ప్రారంభం కానుంది నవంబర్ 15వ తేదీ నుండి 20వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్న చందనోత్సవం మహా సంప్రోక్షణ మహోత్సవాలకు జరగనున్నాయి.చందనోత్సవం సందర్భంగా శ్రీ స్వామి వారి మూలవిరాట్టు దర్శనాలు భక్తులకు 6 రోజులపాటు అందుబాటులో ఉండవు బాలాలయం ఏర్పాటు చేసిన చెక్క ప్రతిమతో భక్తుల దర్శనార్థం కల్పిస్తారు.ఆర్జిత సేవలు, వాహన పూజలు మరియు వి.ఐ.పి. తాత్కాలింగా నిలిపివేస్తారు.సిఫారసు లేఖలు కూడా పరిగణలోకి తీసుకొనబడవు. నవంబర్ 21వ తేదీ నుండి శ్రీ స్వామి వారి నిజరూప దర్శనంలో భక్తులకు దర్శనమిస్తారు.అన్ని ఆర్జిత సేవలు మరియు వాహన పూజలు యథావిధిగా ప్రారంభమవుతాయని ఈవో అంజన రెడ్డి తెలిపారు.